


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
10-07-2025
పేజీలు: 02



## గుజరాత్‌లో వంతెన కూలిన ఘటనలో 13కి చేరిన మృతుల సంఖ్య

### మరో 9 మందిని రక్షించిన సిబ్బంది

### మృతుల్లో అక్కాతమ్ముళ్లు

గుజరాత్‌లో బుధవారం ఘోరం జరిగింది. మహిసాగర్ నదిపై నిర్మించిన బ్రిడ్జి కూలి, దానిపై వెళ్తున్న వాహనాలు నీళ్లలో పడిపోయాయి. దీంతో 13 మంది చనిపోయారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి, రెండేండ్ల బాబు ఉన్నారు. వీళ్లిద్దరూ అక్కాతమ్ముళ్లని సమాచారం. మరో 9 మందిని అధికారులు రక్షించారు. వడోదరా, ఆనంద్ జిల్లాలను కలుపుతూ మహిసాగర్ నదిపై గంభీర, ముజ్‌పూర్ మధ్య 40 ఏండ్ల కింద బ్రిడ్జి నిర్మించారు. దానిపై నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం 7:30 గంటల టైమ్‌లో బ్రిడ్జిలోని కొంతభాగం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో బ్రిడ్జి పైనుంచి వెళ్తున్న ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి.

## యాక్షన్ మూడ్‌లో నాని ప్యారడైజ్

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ది ప్యారడైజ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల హై వోల్టేజ్ చిత్రంగా రూపొందిస్తున్నాడు. ఇక ఈ సినిమా అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే అంచనాలు నెక్స్ట్ లెవెల్‌కు చేరుకున్నాయి. ఇక ప్రస్తుతం ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను మేకర్స్ షూట్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ కంపోజ్ చేస్తున్నారు. ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా ఈ సీక్వెన్స్‌లో పనిచేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రానికే హైలైట్‌గా ఉండబోతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు.



# ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్



ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో టెస్టుకు టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా సిద్ధమయ్యాడు. ఈ రోజు నుంచి లార్డ్స్ వేదికగా మూడో టెస్టు మొదలుకానున్నది. ఈ మ్యాచ్‌లో బుమ్రా తిరిగి బరిలోకి దిగనున్నాడు. వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా బర్మింగ్‌హామ్ టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. మ్యాచ్ అనంతరం బుమ్రా మూడో టెస్టుకు అందుబాటులో ఉంటాడని రెండో టెస్ట్ అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్ కోసం బుమ్రా నెట్స్‌లో బాగానే కష్టపడ్డాడు. సుమారు 45 నిమిషాల పాటు బౌలింగ్ చేశాడు. అనంతరం లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, థ్రోడౌన్ స్పెషలిస్ట్‌తో బ్యాటింగ్ సైతం ప్రాక్టీస్ చేశాడు. సిరీస్ మొదలయ్యే ముందు ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా కేవలం మూడు టెస్టులకు మాత్రమే ఆడుతానని చెప్పిన విషయం తెలిసిందే. లీడ్స్ టెస్ట్‌లో బుమ్రా ఆడగా.. రెండో టెస్టుకు విశ్రాంతి తీసుకున్నాడు.ప్రస్తుతం ఈ సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమానంగా ఉన్నాయి. ఇక భారత జట్టు మూడవ టెస్ట్‌కు భారీగానే కసరత్తు చేసింది. ప్రాక్టీస్ సెషన్‌లో ముమ్మరంగా పాల్గొంది. బుమ్రా ఎంతో ఉత్సాహంగా కనిపించగా.. సహచరులతో చర్చలు కూడా జరిపాడు. ఇదిలా ఉండగా లార్డ్స్ టెస్ట్‌లో బుమ్రాను ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి రానున్నాడు.

మరో వైపు అర్ష్‌దీప్ సింగ్ సైతం బాగానే సాధన చేశాడు. ఇక లార్డ్స్ పిచ్ బర్మింగ్‌హామ్ కంటే మరింత సవాల్‌గా నిలిస్తుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమానంగా ఉన్నాయి. ఇక భారత జట్టు మూడవ టెస్‌ట్‌కు భారీగానే కసరత్తు చేసింది. ప్రాక్టీస్ సెషన్‌లో ముమ్మరంగా పాల్గొంది. బుమ్రా ఎంతో ఉత్సాహంగా కనిపించగా.. సహచరులతో చర్చలు కూడా జరిపాడు. ఇదిలా ఉండగా లార్డ్స్ టెస్‌ట్‌లో బుమ్రాను ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి రానున్నాడు. మరో వైపు అర్ష్‌దీప్ సింగ్ సైతం బాగానే సాధన చేశాడు. ఇక లార్డ్స్ పిచ్ బర్మింగ్‌హామ్ కంటే మరింత సవాల్‌గా నిలిస్తుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు.
ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు, నాలుగో ఫాస్ట్ బౌలర్‌గా నితీష్‌కుమార్‌రెడ్డితో బరిలోకి దిగుతుందా ? అనే ఆసక్తికరంగా మారంది.

## గిల్ @6

ఐసీసీ తాజాగా విడుదల చేసిన పురుషుల టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానాన్ని ఆక్రమించగా, ఇప్పటివరకు టాప్‌లో ఉన్న జో రూట్ రెండో స్థానానికి చేరాడు. న్యూజిలాండ్‌కు చెందిన కెన్ విలియమ్సన్ మూడో స్థానంలో నిలిచాడు. భారత్ తరఫున యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చక్కటి ప్రదర్శనతో ఏకంగా 15 స్థానాలు ఎగబాకి ఆరో స్థానాన్ని దక్కించుకున్నాడు. రిషబ్ పంత్ మాత్రం ఒక స్థానం కోల్పోయి ఎనిమిదో ర్యాంక్‌కు పరిమితమయ్యాడు. టాప్ 10లో టీమిండియాకు చెందిన ఈ ముగ్గురు బ్యాటర్లు మాత్రమే ఉన్నారు. తర్వాతి 10 స్థానాల్లో భారత ఆటగాళ్లకు స్థానం లేదు. ఐదో స్థానంలో ఆస్ట్రేలియన్ స్టార్ స్టీవ్ స్మిత్ కొనసాగుతుండగా, దక్షిణాఫ్రికా ఆటగాడు టెంబ బవుమా ఏడో స్థానంలో నిలిచాడు. శ్రీలంక ప్లేయర్ కుసాల్ మెండిస్ ఎనిమిదో స్థానం దక్కించుకోగా, ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్స్‌ను వెనక్కి నెట్టి 16 స్థానాలు ఎగబాకిన మరో స్మిత్ పదో స్థానాన్ని సంపాదించాడు.



## రూ.5కే ఇడ్లీ, పూరి, ఉప్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో అల్పాహారం అందించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. హరే కృష్ణ మూవ్‌మెంట్ భాగస్వామ్యంతో గ్రేటర్‌లోని 150 కేంద్రాల్లో త్వరలో అల్పాహారం(టిఫిన్) అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భోజనంలానే రూ.5కే పౌరులకు అల్పాహారం అందించనున్నారు. ఒక్కో అల్పాహారానికి రూ.19 ఖర్చు కానుండగా.. అందులో రూ.14 జీహెచ్ఎంసీ భరించనుంది. లబ్ధిదారుల నుంచి రూ.5 వసూలు చేస్తారు. ఇడ్లీ, ఉప్మా, పొంగల్, పూరి, వడ వంటివి క్యాంటీన్లలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు అందించనున్నారు. ఇందుకు ఇప్పటికే ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్లను ఆధునీకరిస్తున్నారు. 10/40 పరిమాణంలో 60 కేంద్రాలు, 10/20 పరిమాణంలో 79 కేంద్రాలు సిద్ధమవుతున్నాయి. వీటికి రూ.11.29 కోట్లు ఖర్చు కానుంది. మరో 11 కేంద్రాలను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చేందుకు రూ.13.75 లక్షలు వెచ్చిస్తున్నారు.




## వార్ 2పై కియారా ఆశలు

కియారా అద్వానీ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్స్ ఉన్నా.. ప్యాన్ ఇండియా సక్సెస్ లు మాత్రం లేవు. ఈ ఇయర్ ప్యాన్ ఇండియా లెవల్లో రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో 'గేమ్ ఛేంజర్' మూవీపై కియారా ఎన్నో ఆశలు పెట్టుకున్నా.. అవన్నీ వమ్ము అయ్యాయి. అందుకే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వంటి సౌత్, నార్త్ సూపర్ స్టార్స్ కలయికలో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కించారు. ఇక ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ టీజర్ లో ఓ సీన్ లో కియారా టూ పీస్ బికినీలో కనిపించి మైండ్ బ్లాంక్ చేసింది.

## భారీ షాకిచ్చిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా బ్రెజిల్‌కు భారీ షాకిచ్చారు. బ్రెజిల్ ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం సుంకం విధిస్తున్నట్టు బుధవారం ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఈ కొత్త సుంకం అమల్లోకి వస్తుందని అన్నారు. మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సోనారో కేసు విషయంలో బ్రెజిల్ ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుండటం, బ్రెజిల్‌తో అమెరికాకు ఉన్న అధిక వాణిజ్య లోటును కారణాలుగా పేర్కొన్నారు. 2022 నాటి ఎన్నికల్లో ఓటమి తరువాత అధికారం నిలబెట్టుకునేందుకు కుట్ర పన్నినట్టు బోల్సోనారో ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇక బ్రెజిల్‌తో పాటు మరో ఏడు దేశాలపై కూడా ట్రంప్ సుంకాలను భారీగా పెంచారు. శ్రీలంక, ఇరాక్, లిబియా, ఆల్జీరియాలపై 30 శాతం, బ్రూనై, మాల్డోవాపై 25 శాతం, ఫిలిప్పీన్స్‌పై 20 శాతం సుంకాన్ని విధించబోతున్నట్టు తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు.



## రిటైర్మెంట్ తర్వాత సేంద్రీయ వ్యవసాయం చేస్తానన్న అమిత్ షా

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన రాజకీయ రిటైర్మెంట్ అనంతరం చేపట్టబోయే కార్యకలాపాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకున్న తర్వాత తన శేష జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక, వ్యవసాయ రంగాలకు అంకితం చేస్తానని ఆయన ప్రకటించారు.రాజకీయ జీవితం ముగిశాక, తాను వేదాలు, ఉపనిషత్తులను లోతుగా అధ్యయనం చేయాలనుకుంటున్నట్లు అమిత్ షా తెలిపారు. దీనితో పాటు, స్వయంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తానని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకంపై ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. రసాయనిక ఎరువులతో సాగు చేయడం వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని ఆయన అన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల వ్యక్తిగతంగా తనకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అమిత్ షా వివరించారు. రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన నాయకులలో ఒకరిగా ఉన్న అమిత్ షా, తన భవిష్యత్ ప్రణాళికల గురించి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## స్టార్‌లింక్ శాటిలైట్ సేవలకు అనుమతి


భారత్‌లో శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించడానికి ఎలాన్ మస్క్ సిద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించి ఆయనకు చెందిన స్టార్‌లింక్‌నకు ది ఇండియన్ నేషనల్ స్పేస్ ఆథరైజేషన్ అండ్ ప్రమోషన్ సెంటర్(ఇన్‌స్పేస్) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయి. ఐదేండ్లపాటు శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించనున్నది.







## భారత సినీ చరిత్రలో అత్యంత ఖరీదైన చిత్రంగా 'రామాయణ'

బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్న 'రామాయణ' సినిమాపై ఓ భారీ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని ఏకంగా రూ.1600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవడం ఖాయం.నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగాన్ని రూ. 900 కోట్లతో, రెండో భాగాన్ని రూ. 700 కోట్లతో నిర్మిస్తున్నారనేది ఆ వార్తల సారాంశం. మొదటి భాగంలో రామాయణ ప్రపంచాన్ని సృష్టించేందుకు భారీ సెట్టింగులు వేస్తుండటంతో బడ్జెట్ ఎక్కువగా ఉందని, రెండో భాగంలో ప్రధానంగా యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని తెలుస్తోంది.ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తుండగా, కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్రలో కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్లు వినిపిస్తున్నాయి. నేటి తరానికి రామాయణ గాథను ఓ అద్భుతమైన విజువల్ వండర్‌గా అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు ఈ భారీ బడ్జెట్‌కు వెనుకాడడం లేదని సమాచారం.



## జబర్దస్త్‌లోకి మళ్లీ నాగబాబు

బుల్లితెర కామెడీ షో జబర్దస్త్ కార్యక్రమం ప్రేక్షకులకి ఎంత వినోదం పంచుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికీ ఈ షో సక్సెస్ ఫుల్‌గానే నడుస్తుంది. అయితే అప్పట్లో ఈ షోకి నాగబాబు, రోజా జడ్జిలుగా ఉన్న విషయం తెలిసిందే. మెగా బ్రదర్ నాగబాబు జబర్దస్త్ షో నుంచి తప్పుకుని చాలా కాలమే అయింది. ఆయనతో పాటు రోజా కూడా వెళ్లిపోయిన తర్వాత, జబర్దస్త్‌కి పర్మనెంట్ జడ్జిలులేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మేనేజ్‌మెంట్ తాత్కాలికంగా మనో, ఖుష్బూ లాంటి సెలబ్రిటీలను జడ్జిలుగా పెట్టి షోను నడిపిస్తున్నారు. దీంతో షో పాపులారిటీ కొంత మేర తగ్గిపోయిందన్న అభిప్రాయాలు ఉన్నాయి.జబర్దస్త్ టీమ్‌తో నాగబాబుకి విభేదాలు రాగా, ఆయన మరో ఛానెల్‌కి వెళ్లి కొత్తగా కామెడీ షో ప్రారంభించినా, అది ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అయితే ఇప్పుడు మళ్లీ ఆయన అదే జబర్దస్త్ వేదికపై గ్రాండ్ రీ ఎంట్రీ ఇస్తున్నారు. జబర్దస్త్ షో ప్రారంభమైన 12 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, మల్లెమాల ఎంటర్టైన్మెంట్స్ ఓ స్పెషల్ సెలబ్రేషన్ ప్లాన్ చేసింది. దీనికోసం రిలీజ్ చేసిన ప్రోమో ఇప్పటికే వైరల్ అవుతోంది. ఈ ప్రత్యేక ఎపిసోడ్‌లో చమ్మక్ చంద్ర, అదిరే అభి లాంటి ప్రముఖ కమెడియన్లు హాజరై సందడి చేయనున్నారు. హైపర్ ఆది, అనసూయలతో పాటు మిగతా పాపులర్ ఆర్టిస్టులు కూడా రచ్చ రచ్చ చేస్తున్నారు.



## సినీ ప్రముఖులపై ఈడి కేసు నమోదు

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లకు సంబంధించి 29 మంది సినీ సెలబ్రిటీలు, కంపెనీలపై ఈడీ కేసులు నమోదు చేసింది. సినీ నటులు రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, శ్రీముఖి, ప్రకాశ్‌రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, వైసిపి అధికార ప్రతినిధి శ్యామల, ఇన్‌ఫ్లుయెన్సర్లు వర్షిణి, సిర హనుమంతు, వసంతి, శోభాషెట్టి, విష్ణుప్రియ, హర్షసాయి, టేస్టీతేజ, రీతూచౌదరి, బండారుసుప్రీత, అమృతాచౌదరి, నయనిపావని, పండు, ఇమ్రాన్‌ఖాన్ తదితరులపై సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి విచారణ చేపట్టనుంది. సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్ఫ్యుయెన్సర్లపై పిఎంఎల్ఎ కింద విచారణ చేయనుంది. సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు భారీగా డబ్బులు తీసుకొని చట్ట విరుద్ధ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ విస్తృతంగా ప్రచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. యాప్‌ల కారణంగా చాలా మంది అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. కొన్ని కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో మునిగిపోయారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే.

## నేడు మళ్లీ సిట్ ముందుకు ప్రభాకర్‌రావు?

ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుల నుంచి వాంగ్మూలాల సేకరణ చాలా వరకు పూర్తి కావడంతో ట్యాపింగ్ సూత్రధారి ప్రభాకర్‌రావును గురువారం మరోసారి విచారణ చేయడానికి సిట్ అధికారులు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. గత విచారణలో ప్రభాకర్‌రావు నుంచి స్వాధీనం చేసుకున్న ఒక లాప్‌ట్యాప్, ఒక ఫోన్‌ను ఫొరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి సిట్ అధికారులు పంపారు. ప్రభాకర్‌రావు రెండు ఫోన్లను ఉపయోగిస్తుండగా ఒక ఫోన్‌ను మాత్రమే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఫోన్ ప్రస్తుతం తన వద్ద లేదని, దానిని అమెరికాలో మర్చిపోయానని ప్రభాకర్‌రావు చెబుతున్నట్లు సమాచారం. ఆఫీసుకు సంబంధించిన ఫోన్ అధికారులకు అందగా.. వ్యక్తిగత ఫోన్ ఇంకా అందలేదని తెలుస్తోంది. స్వాధీనం చేసుకున్న ఫోన్లో డేటా డిలీట్ అయి ఉండటంతో ల్యాబ్‌లో నిపుణుల ద్వారా డేటా రిట్రీవ్ చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.





# నేడు కేబినెట్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు మధ్యాహ్నం రెండుగంటలకు సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరుగనుంది. విధానపరమైన అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ భేటీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం నేడు కేబినెట్ భేటీని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకుంటున్న నిర్ణయాలు అమలు జరుగుతున్నాయా లేదా అమలు చేయకపోతే కారణమేంటి, కారకులు ఎవరన్న అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 మంత్రివర్గ భేటీలు జరిగ్గా వాటిలో 327 నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ఎన్ని అమలయ్యా యి, వాటి కార్యాచరణ ఎలా ఉందన్న అంశంపై నేడు జరిగే మంత్రి వర్గ సమావేశంలో ప్రత్యేక ఎజెండాగా చర్చించనున్నట్లు తెలిసింది.

**ఈనెల 14 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ**

వీటితో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ శాశ్వత పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీ సమర్పించిన తుది నివేదికపై మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. దీని ఆధారంగా బరాజ్ పునరుద్ధరణకు తదుపరి కార్యాచరణను ప్రభుత్వం సిద్ధం చేయనుంది. ఈనెల 14 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీని ప్రభుత్వం ప్రారంభించనుంది. దీనిపై కూడా మంత్రివర్గం చర్చించి ఆమోదించనుంది. దీంతోపాటు స్థానిక ఎన్నికల నిర్వహణ, స్టాంపుల చట్ట సవరణ బిల్లును మంత్రివర్గం ఆమోదించనున్నట్టుగా తెలిసింది. గోశాలల నిర్మాణాలకు సంబంధించి చర్చించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం.

## ఢిల్లీలో భూకంపం



దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం కలకలం సృష్టించింది. దీంతో జనాలు భయంతో పరుగులు తీశారు. నేడు అనగా గురువారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. గురువారం ఉదయం ఢిల్లీతో పాటుగా నేషనల్ కాపిటల్ రీజియన్(ఎన్‌సీఆర్) ప్రాంతంలో బలమైన భూకంపం సంభవించింది. గురువారం ఉదయం 9.04 గంటల ప్రాంతంలో ఈ ప్రకంపనలు సంభవించి ఒక నిమిషం పాటు కొనసాగాయి. దీంతో జనాలు ఒక్కసారిగా భయపడ్డారు. ఏం జరుగుతుందో అర్థం కాక ఆందోళన చెందారు. ఒక్కసారిగా ఇళ్లు, భవంతులు కంపిచడంతో భయంతో బయటకు పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, హర్యానాలోని రోహ్‌తక్‌లో 4.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని సమాచారం. భూకంపం గురించి నెటిజనులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. తాము ఆ సమయంలో ఎలా ఫీలయ్యారో చెప్పకొస్తున్నారు.

## కల్తీ కల్లు తీవ్ర విషాదాన్ని నింపింది

హైదరాబాద్‌లో కల్తీ కల్లు తీవ్ర విషాదాన్ని నింపింది. కల్తీ చేసిన కల్లు తాగి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో 31 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. నగరంలోని ఇంద్రానగర్, భాగ్యనగర్ ప్రాంతాల్లోని కల్లు దుకాణాల్లో ఈ నెల 5, 6 తేదీల్లో కల్లు తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డారు. పరిస్థితి విషమించడంతో వారిని నగరంలోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం బాధితులందరినీ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో చాకలి బొజ్జయ్య (55), స్వరూప (61), సీతారాం (74), మౌనిక (25), మెట్ల నారాయణ (40) ఉన్నారు.ఈ ఘటనపై పోలీసులు, ఆబ్కారీ శాఖ అధికారులు వేగంగా స్పందించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నాలుగు కల్లు దుకాణాల నిర్వాహకులు, విక్రేతలతో సహా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కాంగ్రెస్ నేత కూన సత్యంగౌడ్ కుమారులు కూడా ఉన్నట్టు అధికారులు తెలిపారు. దుకా ణాల నుంచి కల్లు నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిం చా రు. కల్లులో మత్తు కోసం ప్రమాదకరమైన ఆల్ప్రాజో లం వంటి రసా యనాలు కలపడమే ఈ విషాదానికి కారణమని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మరోవైపు, మంత్రి జూపల్లి కృష్ణారావు నిమ్స్‌లో బాధితులను పరామర్శించారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెడతామని, లైసెన్సులు రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలోనూ నగరంలోని పలు కల్లు దుకాణాల్లో కల్తీ జరుగుతున్నట్టు ఆరోపణలు రావడం, కొన్నింటి లైసెన్సులు రద్దు చేసినా విక్రయాలు ఆగకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఘట్‌కేసర్ లో ప్రియుడు, తల్లితో కలిసి తండ్రిని చంపిన కూతురు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలో అక్రమ సంబంధానికి అడ్డుగా వస్తున్నాడని కన్నతండ్రిని కూతురు తన ప్రియుడు, తల్లితో కలిసి చంపేసింది. సెకండ్ షో సినిమాకు వెళ్లి వచ్చిన తరువాత మృతదేహాన్ని చెరువులో పడేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ హైదరాబాద్‌లోని కవాడిగూడ ప్రాంతం ముగ్గుల బస్తీకి చెందిన వడ్లూరి లింగం(45), భార్య శారద తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఉంటున్నాడు. లింగం పాతబస్తీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. పెద్ద కుమార్తె మనీషాకు(25) వివాహం చేశాడు. మహ్మద్ జావీద్(24) అనే వ్యక్తితో మనీషా అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఆమెను భర్త వదిలేశాడు. దీంతో తన ప్రియుడు జావీద్‌తో కలిసి మౌలాలీలో ఉంటుంది. ఈ విషయం తండ్రికి నచ్చకపోవడంతో పలుమార్లు కూతురును బెదిరించాడు. దీంతో అక్రమ సంబంధానికి తండ్రి అడ్డుగా ఉండడంతో చంపేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నెల 5న నిద్ర మాత్రలు తల్లికి కూతురు ఇచ్చింది. నిద్ర మాత్రలను కల్లులో కలిసి భర్తకు ఇవ్వడంతో నిద్రలోకి జారుకున్నారు. మనీషా, జావీద్, శారద కలిసి లింగం ముఖంపై దిండు పెట్టి చంపేశారు. అనంతరం ప్రియుడితో కలిసి ప్రియురాలు సెకండ్ షో సినిమాకు వెళ్లారు. ఇంటికి వచ్చిన తరువాత కారు బుక్ చేసుకొని మృతదేహాన్ని అందులోకి ఎక్కించారు. కారు డ్రైవర్ కి అనుమానం రావడంతో ప్రశ్నించాడు. కల్లు తాగి మత్తులో ఉన్నాడని సమాచారం ఇవ్వడంతో ఎదులాబాద్ వద్ద దిగారు. అనంతరం మృతదేహాన్ని చెరువులో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎదులాబాద్ చెరువులో 7న మృతదేహం కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐలు శేఖర్, సాయి కుమార్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒంటిపై గాయాలు కనిపించడంతో హత్య చేశారని అనుమానాస్పదంగా కేసు నమోదు చేశారు. మృతదేహం వడ్లూరి లింగం(45) దిగా గుర్తించారు. వెంటనే మృతుడి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు బయటకు వచ్చాయి. పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా గుట్టురట్టు

హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా గుట్టురట్టయింది. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా నడుస్తున్న ఈ దందాను ఈగల్ టీం గుర్తించింది. రెస్టారెంట్ యజమాని సూర్య.. ప్రముఖ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రసన్నకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డాక్టర్ ప్రసన్న ఇప్పటి వరకు 20 సార్లు డ్రగ్స్ కొన్నాడు. మరో 23 మంది వ్యాపారవేత్తలకు డ్రగ్స్ సప్లై చేయగా, వారందరిపై కేసులు నమోదు చేశారు.

## పిచ్చెక్కిస్తున్న పాయల్

ఆర్ఎక్స్100 సినిమాతో తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న పాయల్ రాజ్‌పుత్ ఆ సినిమా తర్వాత పలు సినిమాలు చేసింది. ఎన్ని సినిమాలు చేసినా పాయల్ కు స్టార్‌డమ్ మాత్రం అందని ద్రాక్షలానే మిగిలింది. పాయల్ కేవలం సినిమాల ద్వారా మాత్రమే కాకుండా సోషల్ మీడియా ద్వారా కూడా ఫాలోవర్లకు టచ్ లో ఉంటుంది. తాజాగా పాయల్ ఇన్‌స్టాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో అమ్మడు బ్లాక్ కలర్ స్లీవ్‌లెస్ జాకెట్, డెనిమ్ షార్ట్ తో యూత్ కు పిచ్చెక్కించే లుక్స్ తో కనిపించింది. పాయల్ గ్లామర్ కు అందరూ ఫిదా అయి ఆ ఫోటోలను తెగ షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.

